11 APR 2018

# అతి త్వరలో మత్స్యకారుల సమస్యల పరిష్కారం: మంత్రి మల్లాడి

యానాం, ఏప్రిల్ 10: కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మత్స్యకారులకు సంబంధించిన సమస్యలు అతి త్వరలోనే పరిష్కారం కానున్నాయని పుదుచ్చేరి ఆరోగ్య, మత్స్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. ఈ మేరకు ఢిల్లీ వెళ్లిన ఆయన కేంద్ర పెట్రోలియంశాఖ కార్యదర్శి కేడీ త్రిపాఠి, సంయుక్త కార్యదర్శి అమర్‌నాథ్‌తో భేటీ అయ్యారు. మత్స్యకారుల సమస్యలను వివరించారు. గత ఆగస్టులో ఈ సమస్యలపై కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగిందని, ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నా నేటికీ అమలు కాలేదని, వాటిని తక్షణం అమలు చేసేలా చూడాలన్నారు. ముఖ్యంగా చమురు సంస్థల కార్యకలాపాల వల్ల నష్టం వాటిల్లిన మత్స్యకారులకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 16,800 మత్స్యకారులకు ఏడు నెలలకు నెల ఒక్కంటికి రూ.6750 చొప్పున, యానాంకు చెందిన 5082 మత్స్యకారులకు ఏడున్నర నెలలకు గాను నెల ఒక్కంటికి రూ.6750 చొప్పున చెల్లించాల్సి ఉంది. దీనిపై జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో చెల్లించేందుకు అంగీకరించారని, అయితే వాటిని ఇంకా అమలు చేయలేదని అన్నారు. వీటిని తక్షణం అమలు చేసేలా చూడాలన్నారు. సీఆర్‌ఎస్ నిధులకుగాను యానాంకు రూ.2 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.9 కోట్లు కూడా చెల్లించాలన్నారు. ఇంటింటికి గ్యాస్ పైప్‌లైన్‌కు సంబంధించిన కూడా ఇటీవల టెండర్ పిలిచారు. అయితే ఆ ప్రతిపాదనను కూడా తక్షణం అమల్లోకి తీసుకురావాలని మంత్రి మల్లాడి కోరారు. దీనిపై పెట్రోలియం శాఖాధికారులు మాట్లాడుతూ చమురు సంస్థలకు సంబంధించి ప్రతినిధులతో శుక్రవారం సమావేశం నిర్వహించి చర్చిస్తామన్నారు. పైపులైనుకు సంబంధించిన కాంట్రాక్టర్ కొంత గడువు కోరారని, దీంతో పాటు బ్యాంక్ గ్యారంటీ కూడా సమర్పించిన అనంతరం పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారని మల్లాడి అన్నారు. మత్స్యకారులకు చెల్లించాల్సిన పరిహారం రెండు చమురు సంస్థ (జీఎస్‌పీసీ, ఓఎన్జీసీ)లలో ఎవరు చెల్లిస్తారో గానీ తక్షణం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మల్లాడి అన్నారు. ఈ నేపథ్యంలో అతి త్వరలోనే ఈ సమస్య పరిష్కారం కానుందని మల్లాడి ఆశాభావం వ్యక్తం చేశారు.



పెట్రోలియం శాఖ కార్యదర్శి కేడీ త్రిపాఠి, సంయుక్త కార్యదర్శి అమర్‌నాథ్‌తో భేటీ అయిన మంత్రి మల్లాడి

### యానాం బీట్ ఆఫీసర్ మధుకు
## పురస్కారం అందజేత

యానాం, ఏప్రిల్ 10: కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ సిఫార్సు మేరకు బీట్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న యానాం కానిస్టేబుల్ కడలి మధు రివార్డు అందుకున్నారు. ఈ మేరకు తక్షణం రావాల్సిందిగా పుదుచ్చేరి డీజీపీ కార్యాలయం నుంచి వర్తమానం అందడంతో పుదుచ్చేరి వెళ్లారు. పోలీస్‌శాఖ హెడ్‌క్వార్టర్స్‌లో పుదుచ్చేరి డీజీపీ ఎస్కే గౌతమ్ రివార్డు సంబంధించి ప్రశంసాపత్రాన్ని బీట్ ఆఫీసర్ మధుకు అందజేసి అభినందించారు. ఇటీవల బీట్ ఆఫీసర్‌కు సంబంధించిన విధి విధానాలలో మధు విధి నిర్వహణలో పలు ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయడంతో ఈ రివార్డు ఎంపిక చేశారు. రివార్డు అందుకున్న బీట్ ఆఫీసర్ మధును యానాంకు చెందిన పోలీసు ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు.



బీట్ ఆఫీసర్ మధును అభినందిస్తున్న పుదుచ్చేరి డీజీపీ సునీల్ గౌతమ్

## దరఖాస్తుల ఆహ్వానం

యానాం, ఏప్రిల్10: మహిళలను ఆదుకోవడానికి మహిళా సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయదలచిన స్వచ్ఛంద సంస్థలు మహిళా శిశు అభివృద్ధి శాఖలో దరఖాస్తు చేయాలని పరిపాలనాధికారి దఫేదారి సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. ఇతర వివరాలకు wcd.puducherry.gov.in ను పరిశీలించాలన్నారు.

## 'జూన్ 6 నాటికి ఆయుష్ ఆసుపత్రికి భూమిపూజ'

యానాం, ఏప్రిల్ 10: యానాం నియోజకవర్గంలో ఆయుష్ ఆసుపత్రి నిర్మాణానికి జూన్ 6వ తేదీ నాటికి భూమిపూజ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి మల్లాడి తెలిపారు. ఈ మేరకు ఢిల్లీ వెళ్లిన ఆయన కేంద్ర ఆయుష్ మంత్రి శ్రీపాద్‌నాయక్ అధికారులతో భేటీ అయ్యారు. పుదుచ్చేరిలోని పెద్దినూరులో ఆసుపత్రి నిర్మాణానికి రూ.12 కోట్లకు మొదటి విడతగా రూ.2 కోట్లు ఇచ్చారు. మిగిలిన మొత్తానికి యూసీ సమర్పించిన అనంతరం మాత్రమే నిధులు విడుదల చేయాలని సూచించారు. అయితే మే 15వ తేదీ నాటికి 50 శాతం మేర యూసీ సమర్పిస్తామని, ఈ నేపథ్యంలో యానాం ఆయుష్ ఆసుపత్రి నిర్మాణానికి జీవో విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. మే నెలలో అనుమతులు ఇచ్చినట్లయితే జూన్ 6వ భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభిస్తామన్నారు. అనంతరం మత్స్యశాఖ కార్యదర్శి, కమిషనర్‌లతో భేటీ అయ్యారు. యానాం హార్బర్‌కు రెండో విడత ఇవ్వాల్సిన నిధులతోపాటు సేవింగ్ స్కీమ్ నిధులు విడుదల చేయాలన్నారు. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి యానాం వచ్చి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారని చెప్పారు. అనంతరం కేంద్ర హోంశాఖ కార్యదర్శి రాజీవ్‌గుబ్బాతో భేటీ అయ్యారు. గతంలో కురిసిన వర్షాలకు యానాంలోని ప్రతి రేషన్‌కార్డుకు ఇవ్వాల్సిన రూ.4వేలు విడుదల చేయలేదని అన్నారు. ఈ సందర్భంగా హోంశాఖ ప్రతినిధి మాట్లాడుతూ అతి త్వరలోనే ఈ అంశానికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు. అనంతరం కేంద్ర కళలు, సాంస్కృతికశాఖ మంత్రి మహేష్‌శర్మతో భేటీ అయ్యారు. పుదుచ్చేరిలోని కల్చరల్ సెంటర్‌కు సంబంధించి రూ.8 కోట్ల 650 లక్షలను కేంద్రం అనుమతులిచ్చి తొలి విడతగా రూ.2 కోట్ల 53 లక్షల మేర నిధులు విడుదల చేసింది. ఈ పనుల ప్రారంభం అనంతరం యానాంకు సంబంధించిన కల్చరల్ సెంటర్ ప్రతిపాదనను తిరిగి కేంద్రానికి పంపాలని సూచించారు. అనంతరం కేంద్రం నుంచి అనుమతులతో పాటు నిధులు కూడా విడుదల కానున్నాయని మల్లాడి అన్నారు. మరో రెండు రోజుల పాటు ఢిల్లీలోనే ఉండి యానాం, పుదుచ్చేరి రాష్ట్రాలకు సంబంధించిన అంశాలపై కేంద్రమంత్రులు, అధికారులతో చర్చించనున్నట్లు తెలిపారు.

11 APR 2018 ఈనాడు


పచ్చదనానికి ప్రతిరూపంగా ఉన్న అంబేడ్కర్ పార్కు (దాచిన చిత్రం)


ప్రస్తుతం కళావిహీనంగా తయారైన చిత్రం

# అప్పుడలా.. ఇప్పుడిలా..

- పార్కు నిర్వహణలో నిర్లక్ష్యం
- కళావిహీనంగా ఉద్యానవనం

నిదర్శనం

యానాం, న్యూస్‌టుడే: ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా పర్యాటక ప్రాంతాలు ఎలా నిరుగారిపోతాయనేందుకు యానాం అంబేడ్కర్‌నగర్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మున్సిపల్ పార్కు ఒక నిదర్శనం. నిధుల కొరతతో సంక్షోభంలో చిక్కుకున్న పురపాలక సంఘం రోజువారీ కార్యకలాపాలు సైతం నిర్వహించలేని దుస్థితిలో కొట్టిమిట్టాడుతోంది. సాధారణ విధులను కూడా పర్యవేక్షించలేకపోతోంది. దీంతో అంబేడ్కర్ మున్సిపల్ కల్యాణ మండపం ఎదురుగా రూ.70 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన ఉద్యానవనం కళావిహీనంగా మారిపోయింది. 2010 ఏప్రిల్ 14న అంబేడ్కర్ జయంతి రోజున అప్పటి రెవెన్యూ మంత్రి మల్లాడి కృష్ణారావు ఈ పార్కును ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాల నుంచి పార్కు నిర్వహణను పూర్తిగా విస్మరించారు. సిబ్బందిలో పేరుకుపోయిన ఉదాసీనత కారణంగా సుందర ఉద్యానవనం కాస్త ఇలా మారిపోయింది. కనీసం నీరు తడిపే దిక్కే లేకపోవడంతో ఖరీదైన కార్పెట్‌గ్రాస్ పూర్తిగా ఎండిపోగా పిచ్చి మొక్కలు, ముళ్లకంపలు పెరిగిపోయాయి. సందర్శకులతో కళకళలాడాల్సిన ఈ పార్కు ఇప్పుడు మద్యంబాబులు, ఆకతాయిలకు నిలయంగా మారింది. తాగి పారేసిన మద్యం సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్యాకెట్లతో ప్రాంగణం చిందరవందరగా దర్శనమిస్తోంది. ఈ పార్కు ప్రస్తుత దుస్థితిపై కమిషనర్ గుబ్బ గోవిందరాజును ప్రశ్నించగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని సమాధానమిచ్చారు.

# అభివృద్ధి పనులపై కేంద్ర మంత్రులతో చర్చించా: మల్లాడి

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి వ్యాప్తంగా కేంద్ర కళలు సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులపై వివరించేందుకు, అదనపు నిధులు కోరేందుకు కేంద్ర కళలు, సాంస్కృతికశాఖ మంత్రి మహేష్‌శర్మను ఆరోగ్యమంత్రి మల్లాడి కృష్ణారావు మంగళవారం కలిశారు. తన పర్యటన వివరాలను మంగళవారం రాత్రి దిల్లీ నుంచి మంత్రి తెలిపారు. రూ. తొమ్మిది కోట్లతో పుదుచ్చేరిలో కల్చరల్ సెంటర్ నిర్మాణానికి అనుమతిచ్చిన మంత్రిని అభినందించారు. తరువాత యానాంలో నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించనున్నట్లు తెలిపారు. కేంద్ర పెట్రోలియం శాఖ కార్యదర్శి కె.డి.త్రిపాఠి, జాయింట్ సెక్రటరీ అమరనాథ్‌లను కలిసి చమురు సంస్థల కార్యకలాపాల వల్ల నష్టపోయిన మత్స్యకారులకు ఇవ్వాల్సిన పరిహారంపై మంత్రితో చర్చించినా ఇంతవరకు తగిన చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇంటింటికీ గ్యాస్ పైప్‌లైన్ పథకాన్ని యానాంలో తక్షణమే అమలులోకి తేవాలని కోరారు. యానాం, తూర్పుగోదావరి జిల్లా మత్స్యకారులకు జీఎస్‌పీసీ, ఓఎన్జీసీ సంస్థల్లో ఎవరు పరిహారం చెల్లిస్తారో తక్షణమే తేల్చి పరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ఆయుష్‌మంత్రి శ్రీపాదనాయక్‌ను కలిసి పుదుచ్చేరిలోని విలియనూర్‌లో రూ.15 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఆయుష్ ఆసుపత్రి అంశం చర్చించారు. యానాంలో ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణానికి మంత్రి అంగీకరించడంతో జూన్‌లో శంకుస్థాపన చేసేలా అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు మల్లాడి తెలిపారు. కేంద్ర మత్స్యశాఖ జాయింట్ సెక్రటరీ ఇ.రమేష్‌కుమార్‌ను కలిసి మత్స్యకారులకు రావాల్సిన పరిహారంపై ప్రస్తావించారు. అనంతరం కేంద్ర హోంశాఖ కార్యదర్శి రాజీవ్ గాబాతో వివిధ అంశాలు చర్చించారు.


కేంద్ర కళలు, సాంస్కృతికశాఖ మంత్రి మహేష్‌శర్మతో మల్లాడి

# 'నరేంద్రమోదీ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్న బేడీ'

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీతో సుహృద్భావ వాతావరణంలో పనిచేయాలని తాను చేసిన ప్రయత్నాలు సానుకూల ఫలితాలు ఇవ్వలేదని ముఖ్యమంత్రి వి.నారాయణసామి ఓ బహిరంగ సభలో పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఎంతగా ప్రయత్నించినా లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ ప్రధాని నరేంద్రమోదీ ఏజెంట్ లాగే వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బేడీతో అనేక విభేదాలున్నా రిపబ్లిక్‌డే వేడుకలకు మంత్రివర్గమంతా కలిసి వెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నామని, రాజ్‌భవన్‌కు మంత్రులు వెళుతున్నారని గుర్తుచేశారు. కావేరీ నదీజలాల నిర్వహణ కమిటీ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినా నెరవేర్చకపోవడంపై కోర్టు ఉల్లంఘన కేసును కేంద్రంపై మోపడానికి తాము ప్రయత్నిస్తుంటే సదరు పత్రాలకు బేడీ అనుమతి ఇవ్వడం లేదని ఆరోపించారు. నాలుగేళ్ల భాజపా పాలన వైఫల్యమని విమర్శించారు.

# దరఖాస్తుల ఆహ్వానం

యానాం, న్యూస్‌టుడే: యానాం ప్రాంతంలో ఏ కారణం చేతనైనా ఆపదలో చిక్కుకున్న అనాథలైన మహిళలకు తగిన రక్షణ కల్పించడానికి మహిళా సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయదలిచేందుకు ప్రయత్నిస్తున్న స్వచ్ఛంద సంస్థలు స్త్రీ శిశు సంక్షేమశాఖలో వెంటనే దరఖాస్తు చేయాలని ప్రాంతీయ పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. ఇతర వివరాలకు సంబంధిత శాఖ వెబ్‌సైట్ పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

# బీట్ ఆఫీసర్‌కు డీజీపీ ప్రశంస

యానాం, న్యూస్‌టుడే: యానాం పోలీస్ బీట్ ఆఫీసర్ కదలి మధుసూదనరావు విధి నిర్వహణలో చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ కమెండేషన్ సర్టిఫికెట్‌ను పుదుచ్చేరి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సునీల్‌కుమార్ గౌతం మంగళవారం అందజేశారు. నేరాల నియంత్రణతో పాటు, ప్రజలతో పోలీసులు సఖ్యతగా ఉంటూ వారికి సహకారం అందించేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ 2016లో బీట్ ఆఫీసర్ విధానాన్ని ప్రారంభించారు. వీరికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూప్‌లలో ప్రజా సమస్యలను వివరిస్తే వెంటనే బీట్ ఆఫీసర్లు వాటిని పరిష్కరిస్తున్నారు. మధు తాను చేసిన సహాయ కార్యక్రమాలతో తయారు చేసిన పుస్తకాన్ని 2017, జనవరిలో యానాం వచ్చిన కిరణ్‌బేడీకి చూపించగా ఆయన్ను అభినందించారు. తాజాగా చేసిన కార్యక్రమాలను సైతం అభినందిస్తూ డీజీపీ ప్రశంసాపత్రం అందజేశారు.

11 APR 2018

# సాగు, తాగునీటికి కటకట

## దరియాలతిప్పలో రైతుల ఆందోళన

యానాం:

కాలువల ద్వారా వచ్చే నీరు శివారు ప్రాంతాలకు అందకపోవడంతో సాగునీరుతో పాటు తాగునీరు కు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు దరియాలతిప్ప గ్రామపెద్ద సబ్బతి శ్రీనివాసరావు మంగళవారం ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా శివారు పొలాలకు సాగునీరు రాకపోవడంతో చేలు ఎండిపోతున్నాయని ప్రతి వేసవిలోను ఇదే పరిస్థితి పునరావృతమవుతోందని అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. సుమారు రూ.50కోట్లతో ధవళేశ్వరం నుంచి ఏపీ నుంచి తీసుకున్న 55 ఎకరాల రక్షితమంచినీటి చెరువు వరకు ప్రత్యేక పైపు లైను వేశారని కాని నీరు అందని పరిస్థితి నెలకొందని అన్నారు.



నీరు లేక బోసిపోతున్న దరియాలతిప్ప రక్షిత మంచినీటి చెరువు



క్రాస్‌బండ్ వేసి మోటార్లతో నీటిని తోడుతున్న దృశ్యం

అదేవిధంగా దరియాలతిప్ప వరకు రూ.4కోట్లతో పైపులైను నిర్మించారని ఆ నీరు రాని పరిస్థితి వుందని దీంతో నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో పీడబ్ల్యూడీ శాఖ అధికారులు దరియాలతిప్పలో కాలువలకు క్రాస్ బండ్‌వేసి మోటార్లు పెట్టి నీటిని తోడుకునే పరిస్థితి వచ్చిందని కోట్లతో పైపులైను నిర్మించినప్పటికి అవసరం మేర నీరు రావడం లేదని అన్నారు. అధికారులు స్పందించాలని ఆయన కోరారు.

## బీట్ ఆఫీసర్ మధుకు కమేండేషన్ సర్టిఫికెట్



డీజీపీ సునీల్‌కుమార్ గౌతమ్ నుంచి సర్టిఫికెట్‌ను అందుకుంటున్న బీట్‌ఆఫీసర్ మధు

యానాం: యానాం పట్టణ స్టేషన్ బీట్‌ఆఫీసర్ కడలి మధుసూదనరావు రీజియన్ పరిధిలో చేసిన సేవలకు గాను గుర్తింపుగా మంగళవారం పుదుచ్చేరి డీజీపీ సునీల్‌కుమార్ గౌతమ్ నుంచి కమేండేషన్ సర్టిఫికెట్‌ను అందజేశారు. పుదుచ్చేరి డీజీపీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో డీజీపీ సునీల్‌కుమార్ గౌతమ్ మాట్లాడుతూ మధుసూదనరావు ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వాట్సప్ తదితర సోషల్‌మీడియా ద్వారా తెలుసుకుని తక్షణం స్పందిస్తున్నారని అన్నారు. విద్యుత్, శానిటరీ, రోడ్లుపై వీధుల్లో ఇసుకగుట్టల నిర్మూలన, పార్కుల నిర్వహణ, వాహనదారులకు హెల్మెట్ పెట్టుకోవాలంటూ వారిని చైతన్యపరచడం, చోరీల పట్ల ప్రజల్లో అప్రమత్తత, అపరిచితులతో ఏవిధంగా వ్యవహరించాలి, ఈవ్‌టీజింగ్ వంటి పట్ల ఏవిధంగా అప్రమత్తతో వ్యవహరించాలో గత కొన్నేళ్లగా మధుసూదనరావు ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చారు. ఈ అంశాలన్నింటిని పరిగణనలోనికి తీసుకుని ఈ సర్టిఫికెట్‌కు అందజేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ నితిన్‌గోహల్, సీఐ గిడ్ల సత్యనారాయణ, ఎస్ఐలు కట్టా సుబ్బరాజు, శివకుమార్, బడుగు కనకారావు తదితరులు మధును అభినందించారు.

## నేడు జ్యోతిరావ్ పూలే జయంతి

యానాం: ప్రముఖ సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావ్‌పూలే 192వ జయంతిని పురస్కరించుకుని బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో ఆయన విగ్రహం వద్ద వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రధానకార్యదర్శి నల్లా సూర్యప్రకాశరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి నాయకులు, అభ్యుదయవాదులు, మహిళలు హాజరు కావాలని ఆయన కోరారు.

## ఉద్యోగులకు డీఏ ఏరియర్స్ విడుదల

యానాం: పుదుచ్చేరి ప్రభుత్వ ఉద్యోగులకు 4నెలల కాలానికి డీఏను విడుదల చేస్తూ పుదుచ్చేరి పరిపాలనాశాఖ ఆధ్వర్యంలోని ఆర్థిక శాఖ మంగళవారం ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేసింది. డీఏను 2శాతం నుంచి 4శాతానికి పెంచుతూ జనవరి నుంచి ఏప్రిల్ 2017వరకు వర్తింపజేస్తున్నట్లు పేర్కొంది.

## సెంటాక్ పీజీ మెడికల్ సీట్ల కేటాయింపు

యానాం: సెంటాక్ ద్వారా ప్రభుత్వ కోటాలోని వివిధ మెడికల్ కళాశాలల్లో పీజీ మెడికల్, డెంటల్ సీట్లను అదేవిధంగా సెల్ఫ్ ఫైనాన్సింగ్ సీట్ల కేటాయింపును మంగళవారం ప్రకటించినట్లు సెంటాక్ కన్వీనర్ రుద్రగౌడ విలేకరులకు తెలిపారు. సీట్ల కేటాయింపు మొత్తం కంప్యూటర్ మాడ్యూల్ ద్వారా మెరిట్, రిజర్వేషన్స్ వారిచ్చిన ప్రాధాన్యత క్రమంలో కేటాయించినట్లు తెలిపారు. పుదుచ్చేరి మెడికల్‌కళాశాల(పిమ్స్)లోని మేనేజ్‌మెంట్ కోటాసీట్లు, క్రిస్టియన్ మైనారిటీ సీట్లు గురించి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసిందని తెలిపారు. శ్రీవెంకటేశ్వర మెడికల్ కళాశాలలోని మేనేజ్‌మెంట్ కోటా సీట్లును తెలుగు మైనారిటీ విద్యార్థులతోను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. మనక్కులార్ వినాయగర్ మెడికల్ కళాశాల మేనేజ్‌మెంట్ సీట్లును అఖిల భారతస్థాయిలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు.

## మహిళా సంరక్షణ కేంద్రాలకు దరఖాస్తులు

యానాం: మహిళలను ఆదుకోవడానికి మహిళ సంరక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయదలిచే స్వచ్ఛంద సంస్థలు మహిళాశిశు అభివృద్ధిశాఖలో దరఖాస్తు చేయాలని పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు డబ్ల్యూసీడీ.పుదుచ్చేరి.జీఓవీ.ఇన్‌ను పరిశీలించాలని ఆయన కోరారు.

పెన్ పవర్ 11 APR 2018

# కేంద్ర మంత్రులు, కార్యదర్శులతో మంత్రి మల్లాడి భేటీ

యానం, పెన్‌పవర్ : కేంద్ర ఆయుష్ మంత్రి మరియు వివిధ కేంద్ర కార్యదర్శులతో భేటి అయ్యిన పుదుచ్చేరి ఆరోగ్యశాఖా మత్యులు మల్లాడి కృష్ణరావు, మంగళవారం ఆయన ఢిల్లీ పర్యాటనలో భాగంగా కేంద్ర కల్చర్ సెక్రెటరి మహేస్ చంద్ర కేంద్ర పెట్రోలియం కార్యదర్శి ఐసిడి త్రిపతి, కేంద్ర ఆయుష్ మంత్రి శిరివాద నాయక్, మత్స్యశాఖ జాయింట్ సెక్రెటరి రమేస్‌కుమార్ లను వారి వారి కార్యలయంలో భేటి అయ్యి పుదుచ్చేరి ప్రాంతానికి రావలసిన ఆయా శాఖలకు సంభందించిన నిధులు కొరకు చర్చించారు. అలాగే యానాం గోపాల్ నగర్‌లో 50 పడకల ఆయుష్ ఆసుపత్రి అనుమతి కొరకు ఆయుష్ మంత్రితో చర్చించారు. మత్స్యశాఖ, కల్చర్ సెక్రెటరీలతో మత్స్యకార్ల వేటను నిషేదం సమయంలో ఇచ్చే నిధులు కొరకు గోపాల్‌నగర్‌లో కళాకారులకు కల్చర్ సెంటర్ ఏర్పాటు పై కల్చర్ సెక్రెటరీలతో చర్చించారు. అలాగే యానాం అభివృద్ధికి నిధులు ఇచ్చి సహకరించాలని భేటిలో చర్చించారు.



# బెస్ట్ బీట్ ఆఫీసర్‌గా మధుకు అవార్డు

యానం, పెన్‌పవర్ : స్థానిక పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా, బీట్ ఆఫీసర్‌గా యానాం ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న కడలి మధుకు పుదుచ్చేరి డి.జి.పి సునీల్‌కుమార్‌గౌతమ్ చేతులు మీదుగా బెస్ట్ కామెండేషన్ అవార్డును మంగళవారం పుదుచ్చేరి పోలీసు హెడ్‌క్వటర్స్ డిజిపి కార్యలయంలో అందజేశారు. పుదుచ్చేరికి మాజీ ఐపిఎస్ కిరణ్‌బేడి గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత పుదుచ్చేరి 4 ప్రాంతాలు అయిన యానాం, కొరైకల్, మాహై పుదుచ్చేరి ప్రాంతాలో పోలీసు స్టేషన్లకు బీట్ ఆఫీసర్లను నియమించారు. ఈ బీట్ ఆఫీసర్లు వలన పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రాంతాలో ప్రజల సమస్యలపై స్పందించి సేవలు అందించాలని గవర్నర్ కిరణ్‌బేడి ఈ బీట్ ఆఫీసర్లను నియమించారు. వారి సేవలను బట్టి వారికి అవార్డులను గవర్నర్ కిరణ్‌బేడి ఆదేశాల మేరకు ఇచ్చినట్లు అవార్డు గ్రహీత మధు తెలిపారు. ఈ అవార్డు రావడం పై యానాం ఎస్పీ నితిన్‌గోపాల్, సిఐ గిడ్ల సత్యనారయణ ఎస్ఐ సుబ్బరాజు, శివకుమార్, నూకరాజు, రాజు, ఇతర పోలీస్ సిబ్బంది అభినందించారు.



# మహిళా సంరక్షణ కేంద్రాలకు ధరఖాస్తులు

యానాం, పెన్‌పవర్ : మహిళలను ఆదుకోవడానికి మహిళ సంరక్షణకేంద్రాలు ఏర్పాటుకు సంబందించి స్వచ్ఛంద సంస్థలు నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసారు. మహిళ సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయదలిచే స్వచ్ఛంద సంస్థలు యానాం మహిళ శిశు సంక్షేమశాఖలో యానాం ప్రాంతంలోని ఆయా స్వచ్ఛంద సంస్థలు ధరఖాస్తు చేయాలని కోరారు. ఇతర వివరాలకు డబ్ల్యూడి.పుదుచ్చేరి.జిఓవి.ఇన్‌ను వెబ్‌సైట్‌ను పరిశీలించాలని తెలిపారు.

11 APR 2018

## నేడు నారాయణసామి, స్టాలిన్ పాదయాత్ర

పుదుచ్చేరి, కారేకల్ నియోజకవర్గం కావేరి నీటి హక్కులపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా పుదుచ్చేరి ముఖ్యమంత్రి నారాయణసామి, డి.ఎం.కె. అధ్యక్షుడు స్టాలిన్ కలిసి బుధవారం పాదయాత్ర నిర్వహించనున్నారు. కావేరి జలాల పంపకాలలో జరిగిన అన్యాయంపై, కావేరి ట్రిబ్యునల్ బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈ పాదయాత్రలో భాగంగా డిమాండ్ చేయనున్నారు.

## బీట్ ఆఫీసర్‌కు ప్రశంసాపత్రం

ప్రజాశక్తి - యానాం

యానాం పోలీసు డిపార్ట్‌మెంట్ బీట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న కడలి మధుసూదనరావుకు పుదుచ్చేరి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎస్.కె.గౌతమ్ ద్వారా ప్రశంసాపత్రం అందుకున్నారు. హెల్మెట్ వాడకంపై ప్రచారం, పలుసేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ ప్రశంసాపత్రం అందుకున్నారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడికి, డిజిపి గౌతమ్‌కి, సీనియర్ ఆఫీసర్లకు బీట్ ఆఫీసర్ కడలి మధు ధన్యవాదాలు తెలిపారు.

11 APR 2018

# సీఎస్ఆర్ నిధులను వెంటనే విడుదలచేయాలి

## .. అతిత్వరలోనే మత్స్యకారుల సమస్యల పరిష్కారం



యానాం(ప్రభన్యూస్: కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గం,ఆంధ్రప్రదేశ్ కుచెందిన మత్స్యకారులకుసంబంధించిన సమస్యలను అతిత్వరలోనే పరిష్కారం కానున్నాందని పుదుచ్చేరి ఆరోగ్య మత్స్యశాఖ మంత్రి మల్లాడికృష్ణారావు అన్నా రు. ఈమేరకుఢిల్లీ వెళ్లిన ఆయన కేంద్ర పెట్రోలియం కార్యదర్శి కేడీ త్రిపాఠి, సంయుక్త కార్యదర్శి అమర్ నాద్ తోబేటి అయ్యారు. ఈమేరకు మత్స్యకారులకుసంబందించి ససమస్య లన వివరించడం జరిగింది. గతఆగష్టులో ఈసమస్యలపై కేంద్రపెట్రోలియంశాఖమంత్రి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈసమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నా నేటికి అమలుకాలేదని వాటిని తక్షణం అమలుచేసేలా చూడాలన్నా రు ముఖ్యంగా చమురుసంస్థ కార్యకలాపాలు వల్లనష్టం వాటిల్లిన మత్స్యకారులకుగాను ఆంధ్రప్రదేశ్ కుచెందిన 16,800 మత్స్యకారులు, ఏడు నెలలకుగాను నెల ఒక్కంటికి రూ. 6750 చొప్పున యానాంకు చెందిన 5082 మందిమత్స్యకారులకుఏడున్న ర నెలలకుగాన ు నెలఒక్కంటికి రూ. 6750 చొప్పున చెల్లించాల్సిఉంది. దీనిపై జరిగినఉ న్నతస్థాయి సమావేశంలో చెల్లించేందుకు అంగీకరించారని అయితే వాటినిఇంకా అమలు చేయలేదని అన్నా రు. ఇంటింటికి గ్యాస్ పైప్ లైన్ కుసంబందించిన కూడా ఇటీవలటెండర్ పిలవడం జరిగింది. అయితే ఆప్రతిపాదనకుకూడా తక్షణం అమలు లోనికితీసుకురావాలని మంత్రి మల్లాడి కోరారు. అదేవిధంగా సీఆర్. ఎస నిధులకుగాను యానాం కురూ. 2కోటేలు ఆంధ్రప్రదేశ్ కు 9కోట్లు కూడా చెల్లించాలన్నా రు. దీనిపై పెట్రోలియం శాఖాదికారులు మాట్లాడుతూ చమురు సంస్థలకు సంబంధించి ప్రతినిధులుతో శుక్రవారం సమావేశం నిర్వహించి చర్చించడం జరుగుతుందన్నా రు. పైప్లైన్ కుసంబందించిన కాంట్రాక్టర్ కొంతగడువు కోరారని, దీంతో పాటు బ్యాంక్ గ్యారంట్ కూడా సమర్పించిన అనంతరంపనులు ప్రారంభించేలాచర్యలు తీసుకుంటా మని తెలిపారు. మత్స్యకారులకు చెల్లించాల్సిన వాటిని తక్షణం చెల్లించేలా చర్యలుతీసుకోవాలని మల్లాడి అన్నారు.

విజయభాను 11 APR 2018

# బి.టి. రోడ్డు నిర్మాణ పనులు త్వరతగతిన పూర్తి చేయాలి

## గ్రామస్తుల డిమాండ్

యానాం : అస్తవ్యస్తంగా తయారైన రోడ్లుకు బిటి రోడ్లు నిర్మాణపనులు త్వరతగతిన పూర్తిచేసి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని ఆయా గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. సుమారు రూ. 15 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపట్టిన బిటి నిర్మాణపనులు సావిత్రినగర్ నుండి 216 జాతీయ రహదారి వరకు పనులు చేపట్టారు. అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంవలన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వలన ఈ పనులు నత్తనడకన సాగడంపై ప్రయాణీకులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికే సావిత్రినగర్ నుండి ప్రారంభమైన బిటి రోడ్డు పనులు దరియాలతిప్ప సమీపంవరకు పూర్తి చేసారు. అయితే రోడ్డు ప్రకన వెడల్పు పనులు నత్తనడకన సాగడం వర్షాలు వచ్చేటప్పటికి పూర్తి అవుతాయనే నమ్మకం కలగడంలేదన్నారు. ఈ విషయంపై ప్రజాపనుల శాఖ అధికారులు పనులు వేగవంతం చేయాలని కోరారు. పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు యానాం పర్యటనకు వచ్చినప్పుడే పనులు జరుగుతున్నాయని లేని సమయంలో పనులు నిమ్మదిగా సాగుతున్నాయన్నారు. ఈ నిర్మాణ పనులపై పరిపాలనాధికారి దవులూరి సుబ్ర మణ్యేశ్వరరావు పర్యవేక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

11 APR 2018

# బీట్ఆఫీసర్ మధుకు కమెండేషన్ సర్టిఫికెట్



పుదుచ్చేరి డిజిపి ఎస్.కె.గౌతమ్‌నుంచి కమెండేషన్ సర్టిఫికెట్ అందుకుంటున్న బీట్ఆఫీసర్ కడలి మధుసూధనరావు

యానాం,ఏప్రిల్10,ప్రభాతవార్త:

యానాం పోలీసుస్టేషన్ పరిధిలో పోలీసు బీట్ఆఫీసర్‌గా పనిచేస్తున్న యానాం యసుకేవినగర్‌కు చెందిన కడలి మధుసూధనరావుకు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి పోలీస్‌శాఖ నుంచి కమెండేషన్ సర్టిఫికెట్ లభించింది.యానాం ప్రాంతంలో మధుసూధనరావు బీట్ఆఫీసర్‌గా అందిస్తున్న సేవలకు, మంచి పనితీరుకు గుర్తింపుగా కమెండేషన్ సర్టిఫికెట్‌ను అందించారు.ఈ మేరకు పుదుచ్చేరి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పుదుచ్చేరి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) సునిల్ కుమార్‌గౌతమ్ నుంచి సర్టిఫికెట్‌ను మధుసూధనరావు అందు కున్నారు. ప్రజలకు ఆయా అంశాలపై అవగాహన కల్పించడం, చక్కని పని తీరుకు గుర్తింపుగా ఈ సర్టిఫికెట్‌ను అందించారు.పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ బాధ్యతలు చేపట్టిన తరవాత పుదుచ్చేరిలోని నాలుగు రీజియన్‌లలో పోలీస్ బీట్ఆఫీసర్‌లను నియమించడం జరిగింది.కమెండేషన్ సర్టిఫికెట్ అందుకున్న సందర్భంగా ఎల్‌జీ కిరణ్‌బేడీ,డిజిపి సునిల్‌కుమార్ గౌతమ్‌కు, ఇతర పోలీసు ఉన్నతాధికారులకు మధుసూధనరావు కృతజ్ఞతలు తెలిపారు.